# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 27 అక్టోబర్ 2023 | MEDAK | పేజీలు : 12
FRIDAY, OCTOBER 27, 2023 | | PAGES





నిజాంపేటలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



గజ్వేల్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు

## గజ్వేల్‌లో..

# లక్ష మెజార్టీ రావాలి

### గజ్వేల్ ప్రజలు నియత్ గల్లోళ్లు

- గతంలో గజ్వేల్ ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది..
- కేసీఆర్ రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- నవంబర్ 30 తర్వాత టూరిస్ట్ నేతలు ఇక్కడ కనపడరు
- నా వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పనిచేసి పెట్టా..
- గజ్వేల్ ప్రజలు కేసీఆర్ వెంటే ఉంటారు..
- తెలంగాణలో వందశాతం మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..
- ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తాం
- గజ్వేల్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు


సెంటర్ స్ప్రెడ్‌లో..


**గజ్వేల్ ప్రజలు నియత్ గల్లోళ్లు** అని, సీఎం కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తారని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్‌లో నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గజ్వేల్‌కు రావడం ప్రజలందరి అదృష్టమని, కేసీఆర్ రాక ముందు గజ్వేల్ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందనే విషయాన్ని అందరూ ఒకసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు. ఈసారి గెలిస్తే నెలకు ఒకసారి గజ్వేల్ ప్రజలతో గడుపుతానని కేసీఆర్ మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికలు ఉన్నాయని గజ్వేల్‌కు చాలామంది వచ్చి ఏదేదో మాట్లాడుతూ, మనల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. నవంబర్ 30 తరువాత వారెవరూ ఇక్కడ కనిపించరన్నారు. గజ్వేల్ ప్రాంత అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్‌కు ఉన్న శ్రద్ధ ఇతర ప్రాంత నేతలకు ఎందుకు ఉంటదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరిగి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది స్థానాల్లో కచ్చితంగా బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుస్తారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేసి సీఎం కేసీఆర్‌కు అఖండ విజయాన్ని కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. సద్దితిన్నరేవును తలవాలన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు.

*– గజ్వేల్, అక్టోబర్ 26*

# నమ్మకానికి బీఆర్‌ఎస్ ప్రతిరూపం

- అమ్మకానికి కేరాఫ్ కాంగ్రెస్
- నాడు నైతెలంగాణ అన్న మైనంపల్లికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలి..
- మూడు పంటల ప్రభుత్వం వైపే అన్నదాతలు
- పేదలకు సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం..
- కండ్లున్న కబోదులు కాంగ్రెస్ నేతలు
- ప్రజలకందే సంక్షేమ పథకాలను ఆపేయమనడం సిగ్గుచేటు
- మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి
- సొంత గూటికి చేరుకున్న మాజీ సర్పంచ్ మంగ్యానాయక్
- కాట్రియాల, రాయిలాపూర్, లక్ష్మాపూర్‌కు చెందిన 200మంది కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక
- రామాయంపేటలో బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం
- నిజాంపేటలో జోరుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం


8


**ప్రజలు నమ్మిన పార్టీ బీఆర్‌ఎస్ అని, టికెట్లు అమ్ముకునే** పార్టీ కాంగ్రెస్ అని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రాంపూర్ హనుమాన్ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నిజాంపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన మైనంపల్లి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. 13 ఏండ్లుగా గుర్తుకురాని మెదక్ నియోజకవర్గానికి నేడు కొడుకు కోసం వచ్చి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రైతుబంధు ఆపాలని ఈసీకి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా రామాయంపేట మండలం రాయిలాపూర్, కాట్రియాల, లక్ష్మాపూర్ గ్రామాల నుంచి 200మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

*-రామాయంపేట/నిజాంపేట, అక్టోబర్ 26*



రామాయంపేటలో మాజీ సర్పంచ్ మంగ్యానాయక్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

- ప్రజల కష్టం తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్
- దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- చేగుంట మండలంలో ఎన్నికల ప్రచారం



చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి


సెంటర్ స్ప్రెడ్‌లో..


**పేదల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని,** ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చేగుంట మండలంలో బోనాల్, పులిమామిడి, కిష్టాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇతర పార్టీల నేతలు చెప్పే మాటలు నమ్మవద్దని, బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు మరోసారి మోసపోవద్దని, అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు పట్టంకట్టి, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

*-చేగుంట, అక్టోబర్ 26*

## కౌంటింగ్ సెంటర్లలో పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- ఈనెల 30,31న ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు
- జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా


2




పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా